www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -257 ఆదివారం 1 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## రైతు రుణమాఫీ చేసిన

# చరిత్ర మాదే





- ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ
- రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?
- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, నవంబర్ 30, ప్రజావినికిడి:** సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

మిగతా 2లో.

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



- ఒకటి రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు
- డిసెంబర్ 2న బాధ్యతల స్వీకరణ
- 3తో ముగియనున్న ప్రస్తుత చైర్మన్ మహేందర్ రెడ్డి పదవీ కాలం
- స్పెషల్ సిఎస్‌గా వెంకటేశంకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు

2లో.

## రైతుబంధును శాశ్వతంగా


# బంద్ పెట్టే కుట్ర

**బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు**

**ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్**

**కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు ?**

**: మాజీ మంత్రి హరీశ్‌రావు**



హైదరాబాద్, నవంబర్ 30, ప్రజావినికిడి: ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నార

మిగతా 2లో.

## కేజ్రీవాల్ పై దాడి

- పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా ద్రవంతో దాడి
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



2లో.



2లో.

## అవినీతి అనకొండ

**ఏఈఈ అక్రమాస్తులు**

**రూ.150 కోట్లకు పైగా గుర్తించిన ఏసీబీ**

**నార్సింగి పీఎస్ పరిధిలోని**

**నిఖేశ్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు**

## తెలంగాణపైనా ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్..

హైదరాబాద్ నవంబర్ 30, ప్రజావినికిడి:
తమిళనాడును వణికిస్తున్న ఫెంగల్ తుఫాను తెలంగాణ రాష్ట్రం పైనా ప్రభావం చూపనుంది. ఇప్పటికే పొరుగు రాష్ట్రం ఏపీలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా ఫెంగల్ తుఫాన్ ఎఫెక్ట్‌తో వర్షాలు కురవనున్నాయి. ఈ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఆది, సోమ వారాల్లో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉంది.



ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఫెంగల్ ఎఫెక్టుతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు- వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.




## తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

**ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు**

**వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు**

2లో.

# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే



(మొదటి పేజీ తరువాయి)

నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు. వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందిరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు. కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు. విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.

## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కేజ్రీవాల్ పై దాడి

**●పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా ద్రవంతో దాడి**

**●నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

దిల్లీ నవంబర్ 30, ప్రజావినికిడి:
దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది. ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

## తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

హైదరాబాద్,నవంబర్ 30, ప్రజావినికిడి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు. ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివరాలు బయటకి వెళ్లకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాల నమోదు 70% పైగా పూర్తి అయింది. మరో 3 రోజుల్లో సర్వే ఎంట్రీ పూర్తి చేయనున్నారు.

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్,నవంబర్ 30, ప్రజావినికిడి: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్నెదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## నేటి నుంచి ట్రాయ్ కొత్త రూల్స్ అమలు




హైదరాబాద్,నవంబర్ 30, ప్రజావినికిడి:
ప్రతి నెల ప్రారంభంలో ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంది. అవి ధరలు పెంపు లేదా తగ్గింపు అవ్వచ్చు. ఏదైనా నిభందనలు, పాలసీలు, రూల్స్ మార్పులు ఇలా ఏదైనా అవ్వచ్చు. కానీ కీలక మార్పులు మాత్రం పక్కాగా ఉంటాయి. ఈ ఏడాది ఆఖరి నెలలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. కొన్ని అంశాలకు సంబంధించిన నిర్ణయాలను కొత్త నెల ప్రారంభం రోజునే అమలులోకే వస్తాయి. అయితే వచ్చే నెల కోసం పలు ఆర్థిక అంశాలపై కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. దేశీయ టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ డిసెంబర్ 1 నుంచి కొత్త రూల్స్ తీసుకొస్తోంది. అదే 'ట్రేసబిలిటీ రూల్' దీని ద్వారా ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ వంటి వాటిని అరికట్టేందుకు కమర్షియల్ మెసేజ్‌లను గుర్తించేందుకు కొత్త ఓటీపీ ట్రేసబిలిటీ రూల్‌లు తీసుకొస్తోంది. ఇకపై ఏపీకే ఫైల్స్ , మోసపూరిత మెసేజ్‌లు రాకుండా టెలికాం సంస్థలు వాటిని నిరోధిస్తాయి. అయితే, ఈ కొత్త రూల్స్ ద్వారా బ్యాంకింగ్ వంటి ముఖ్యమైన లావాదేవీల ఓటీపీలు ఆలస్యమవుతాయనే ఆందోళన పెరిగింది. కానీ, ట్రాయ్ నిభందనలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటామని, మీ సేవలు ఆలస్యం కాకుండా చూస్తామని స్పష్టం చేసింది. దీనితో ఫేక్ ఓటీపీలు రాకుండా ప్రజలు మోసపోకుండా ఉండడానికే ఈ కొత్త రూల్ తీసుకొచ్చారు. ఆధార్ అప్‌డేట్ చాయాలంటే రూ. 50 చెల్లించాలి. అది కేవలం గడువు తేదీ దాటితే, ఇటీవల యుఐడీఐ ఆధార్ కార్డులో వివరాలను ఉచితంగా అప్డేట్ చేసుకోమని చెప్పింది. అందుకోసం డిసెంబర్ 14వ తేదీ వరకూ గడువుని ప్రకటించింది. గడువు తేదీ లోపు ఆధార్ కార్డులో పేరు, అడ్రస్, చిరునామా వంటి వివరాలను ఫ్రీగా చేసుకోవచ్చు. కానీ తేదీ దాటితే ఈ ఉచిత అప్‌డేట్ ఆప్షన్ పోతుంది. ఆ తర్వాత ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.50 ఆపైన చెల్లించాల్సి వస్తుంది. కాబట్టి తొందరగా అప్‌డేట్ చేసుకోమని యుఐడీఐ చెప్తోంది. ప్రతి ఏటా ఒక వ్యక్తి లేదా సంస్థ ఆదాయాన్ని, వ్యయాలను, పన్నులను మూడవ వర్గీకరణలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలి. ఈ ప్రక్రియ ద్వారా, ప్రతి వ్యతిరేక ఆదాయాన్ని ప్రకటించడం, పెట్టుబడులు మరియు ఖర్చులను గణించడం, తద్వారా వారి ఆదాయ పన్నును సరిగ్గా చెల్లించడం జరుగుతుంది. ఇది ఒక పన్ను చెల్లింపుదారుని ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ఐటీ రిటర్న్‌ను సరిగ్గా సమయానికి ఫైల్ చేయడం అత్యంత ముఖ్యం, ఎందుకంటే ఆలస్యం అయినా, లేదా తప్పుగా ఫైల్ చేసినా, దానికి జరిమానాలు, పన్ను తిరిగి పొందడంలో ఇబ్బందులు లేదా ఇతర పరిమితులు వచ్చే అవకాశం ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటీఆర్ దాఖలు చేసేందుకు డిసెంబర్ 31 వరకు ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ గడువు ఇచ్చింది. దీనినే బిలేటెడ్ ఐటీ రిటర్న్ అంటారు. పెనాల్టీతో ఫైల్ చేసేందుకు అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత అయితే ఫైల్ చేయడానికి లేదు. ఫైల్ చేయనివారు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది.

## మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

**శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..**

**నేటిటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు**

హైదరాబాద్,నవంబర్ 30, ప్రజావినికిడి:
హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళ్తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.

## అవినీతి అనకొండ



హైదరాబాద్,నవంబర్ 30, ప్రజావినికిడి:
ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఇంటిపై ఎసిబి అధికారులు శనివారం దాడి చేశారు. అతడి ఇంటితో పాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లల్లో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎఈకి సంబంధించిన భారీగా ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం%ొ% నీటి పారుదల శాఖలో ఏఈగా పనిచేస్తున్న నిఖేష్ కుమార్ కుమ్మాపై కొంత కాలం నుంచి అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్టు ఆరోపణలు రావడంతో ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. శనివారం ఉదయం నుంచి ఏక కాలంలో నిఖేష్ కుమార్ ఇళ్లు, అతడి బంధువులు, సన్నిహితుల ఇళ్లు 30 చోట్ల తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో భాగంగా రూ.17,73,53,500 కోట్ల ఆస్తులు గుర్తించారు ఈ ఆస్తు మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందని ఎసిబి అధికారులు గుర్తించారు. నిఖేష్ కుమార్ గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్‌లో నిబంధనకు విరుద్ధంగా భవనాలు, అపార్ట్‌మెంట్లు కట్టుకునేందుకు అనుమతులు ఇచ్చినట్టు ఏసీబీ గుర్తించింది. ఇదే సమయంలో గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, మణికొండ, రాజేంద్రనగర్ పరిధిలో భారీగా అక్రమాలకు పాల్పడ్డట్లు గుర్తించారు. నికేష్ పేరిట ఐదు ఇళ్లు, ఫామ్ హౌస్‌లు కూడా ఉన్నాయి. 6.5 ఎకరాల వ్యవసాయ భూమి, ఆరు ప్లాట్లు, రెండు కమర్షియల్ ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. ఫామ్ హౌస్‌ల విలువ రూ.80 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఇదిలా ఉండగా నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. గతంలో లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ నికేష్ ఏసీబీకి దొరికారు. ఓ వ్యక్తికి ఎన్ఓసి ఇచ్చేందుకు లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో ఎసిబి అధికారులను ఆశ్రయించడంతో దాడి చేసి పట్టుకున్నారు

# ఏది ఏమైనా అందరికీ డబ్బు కావాలి..

## అందుకే మనకు ఈ దుస్థితి అని అంటున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
సుఖము,సంతోషము, ఆనందము.
నీతి,ఆదర్శము, చట్టము,న్యాయము, ధర్మము స్వేచ్ఛ,స్వతంత్రాలు, హక్కులు,బాధ్యతలు, అర్హతలు,ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అందరూ ఎదగాలి. ఇలాంటివి విననీకే, చూడనికే చాలా బాగుంటాయి.కానీ సమాజం ఈ విధంగా ఉందా?అని ఎవరికి వారే ప్రశ్నించుకోవాలి!.
అధర్మాలను, అన్యాయాలను అరికట్టలేని చట్టసభలను,ప్రజల ఓటు హక్కును రద్దు చేయాలంటున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షులు సదానంద రెడ్డి.సమాజంలో అవినీతి, అన్యాయాలు ప్రభలడానికి కారణమైనఅదేవిధంగా జవసత్వాలు లేని, న్యాయస్థానాలకు ముగింపు పలకాలంటున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ.ప్రస్తుత సమాజం అశాంతికి, అలజడులకు, బలాత్కారాలకు, బలవన్ మరణాలకు, అవినీతికి,స్కాములకు మాఫియాలకు, కల్తీలకు బెదిరింపులకు, మత్తు పానీయాలకు, అరాచకాలకు మోసాలకు, స్వార్థాలకు, కుట్రలకు, కుతంత్రాలకు నిలయాలుగాను మరియు అవి అభివృద్ధి చెందడానికి కారణమైన చట్టాలను, న్యాయస్థానాలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్త వ్యవస్థలను,సంస్థలను ఆహ్వానించడం సరియైనదిగానే భావించాలంటున్న, పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి
రాజకీయ ముసుగుతో గుంత నక్కలు,తోడేళ్లు, హైనాలు వస్తున్నాయి, వచ్చాయి కూడాను ప్రజలారా!జర జాగ్రత్త, లేనిచో మనలను కబలించేందుకు, ఎలాంటి మార్గాలనైనా అన్వేషించి,మనలను బంధించి అంతం చేయగలవని తెలుసుకోలేకపోతే, అదే మన మూర?త్వంగాను, బలహీనతగాను భావించాలి.
ప్రస్తుత సమాజంలో నీతికి,అవినీతికి భేదం తెలియని వాళ్ళు అధికారం,పెత్తనం, డబ్బు సంపాదనే ధ్యేయంగా,లక్ష్యంగా కొందరు మోసగాళ్లు, వంచకులు రాజకీయ ముసుగులో మనందరి అస్తిత్వాన్ని నాశనం చేసేందుకు వచ్చారు. కావున అలాంటి క్రూర మృగాల లాంటి మనుషులకు తప్పనిసరిగా మనము శిక్షలు విధించాలి. అదేవిధంగా మానవత్వం,మానవ విలువలు,మానవ సంబంధాలకు పాతరేసి,మన మధ్య



ఆత్మీయతలను నాశనము చేసిన వారందరికీ తగిన విధంగా బుద్ధి చెప్పాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి మీడియా ముఖంగా ప్రజలను హెచ్చరిస్తున్నాడు. కావున అందరూ ఆలోచించండి.తప్పక మనకు సమాధానం దొరుకును అని సదానంద రెడ్డి అన్నారు.


# ఉద్యమకారులకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి..

### మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమకారుల కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్..



ప్రజావినికిడి,(రంగారెడ్డి):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన ఉద్యమకారులకు ఇచ్చిన మాట ఇంతవరకు నెరవేర్చలేదని ప్రతి ఉద్యమకారునికి ఇంటి స్థలం పెన్షన్ రేషన్ కార్డు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం కనీసం ఉద్యమకారులని పట్టించుకోవడంలేదని ఇకనైనా ఉద్యమకారుల పరిస్థితి చూసి ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్నికల్లో ఉద్యమకారులకి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని తెలంగాణ కోసం కుటుంబాలని వదిలేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేశామని ఉద్యమకారుల పరిస్థితి దయనీయంగా ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులని ఆదుకోవాలని కోరుతున్నానని మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ తెలిపారు.

# ఎన్ఎఫ్ హెచ్ఆర్ సి ఆధ్వర్యంలో వన భోజనం..



ప్రజావినికిడి, (సికింద్రబాద్):
ఎన్ఎఫ్ హెచ్ఆర్ సీ రాష్ట్ర అధ్యక్షుడు సోమ రామ్ మోహన్ గుప్త,జనరల్ సెక్రటరీ అజయ్ చౌదరి ఆధ్వర్యంలో వన భోజన కార్యక్రమాన్ని కీసర మండలం చీర్యాల లక్ష్మి నరసింహ దేవాలయం సమీపంలోని ఓఫాం హౌస్ లో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఫాం హౌస్ లోని శ్రీ ఇందూర్ నల్ల పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి హారతి చేసి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కార్తీక మాసం అంటేనే ప్రతి నిత్యం పూజలు చేసుకునే మాసం అన్నారు.అంతే కాకుండా శివ,కేశవుల పూజలు జరిగేమాసం అని అన్నారు.కార్తీక మాసంలో వన భోజనాలు చేస్తే ఆయురారోగ్యాలే కాకుండా శివ,కేశవుల అనుగ్రహం కలుగుతుందని తెలిపారు.కార్తీక పురాణంలో వన భోజనాలు చేస్తే ఆయుష్మంతులు అవుతారని అన్నారు. ప్రతి సంవత్సరం వన భోజనాలు చేయడం ఎంతో ఆనంద దాయకమని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ హెచ్ఆర్ సి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాగోల్ హైస్కూల్ విద్యార్థిని లకు ఉచిత సైకిల్ పంపిణీ..



ప్రజావినికిడి,(నాగోల్):
శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని గవర్నమెంట్ హైస్కూల్ లో రోటరీ క్లబ్ వారు డైరెక్టర్ ఆఫ్ కమ్యూనిటీ సర్వీస్ ప్రభాకర్,"ఎక్స్" అసిస్టెంట్ గవర్నర్ సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన పేద విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం ఇటీవల జరిగిన టాలెంట్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేయడం జరిగింది వీరితో పాటు నాయకులు కాలం శెట్టి లయ,హరిబాబు,చంద్రశేఖర్ గుప్త, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


# "జీ"తెలుగు న్యూస్ సీఈఓ ఎస్.భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మధుయాష్కీ గౌడ్..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
మణికొండ లోని అల్కాపూర్ టౌన్షిప్ లో జరిగిన "జీ"తెలుగు న్యూస్ సీఈఓ ఎస్. భరత్ కు 40వ జన్మదిన వేడుకలకు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు,బిజెపి ఎంపీ డీకే అరుణ,బీఆర్ఎస్ నేత దాసోజు శ్రావణ్,నాగం జనార్దన్ రెడ్డి,దేశపతి శ్రీనివాస్ తదితరులు కూడా వేడుకలకు హాజరయ్యారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ..

### అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసిన ఎల్.కుమార్ గౌడ్..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్యులు అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్తీక శనివారం సందర్భంగా భక్తులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. కాశిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఎల్.కుమార్ గౌడ్ దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు అన్నదానం చేశారు. మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, పులిమామిడి శ్రీశైలం గౌడ్,గూదే వసంతరావు, మంచిరేవుల అశోక్, మల్లేష్,గూనెల్లి రమేష్,అశోక్ గౌడ్, బాల్ రెడ్డి,సికేరా రమేష్,రవి,అన్నారం రఘు గౌడ్,గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి,పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ కాలనీ సీనియర్ సిటిజన్ సభ్యులు ఖాద్రి కాలనీ సభ్యులు పలు సమస్యల మీద ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి తో సమీక్ష సమావేశం..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):శనివారం రోజు హస్తినపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ సీనియర్ సిటిజన్ సభ్యులు అలాగే ఖాద్రి కాలనీ సభ్యులు పలు సమస్యల మీద ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని పలు సమస్యల మీదుగా మర్యాదపూర్వకంగా కలిశారు.దానిలో భాగంగా అగ్రికల్చర్ కాలనీ నందు గతంలో సీనియర్ సిటిజన్ భవన్ సభ్యుల కోసం స్లాబ్ వేయడం జరిగింది అని గుర్తు చేశారు.కావున వెంటనే అసంపూర్తిగా ఉన్న అట్టి నిర్మాణంలో గోడలు నిర్మించి దానిమీద మరో అదనపు అంతస్థు నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే ఖాద్రి కాలనీ నందు కొన్ని గల్లీల నందు సీ.సీ.రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.దానికి గాను సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, అగ్రికల్చర్ కాలనీ నందు అసంపూర్తిగా ఉన్న సీనియర్ సిటిజన్ భవన్ ను పూర్తి స్థాయిలో ఆధునికీకరణ చేయించడం జరుగుతుంది.అని హామీ ఇచ్చారు.దానికి గాను దాదాపు 80 లక్షల రూపాయల వ్యయం కావడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఖాద్రి కాలనీ నందు మిగిలిపోయిన గల్లీల నందు సీ.సీ.రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.దీనికి సంబంధించిన ప్రతిపాదనలు అధికారులకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్,రఘుమారెడ్డి,సీనియర్ సిటిజన్ అధ్యక్షులుసంజీవరెడ్డి,హరివర్ధన్,అల్వాల్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు మణిపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి దాదాపు 80 మంది సీనియర్ సిటిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పట్టణంలో ఘనంగా

# కార్తీక మాస లక్ష దీపోత్సవం..



### కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి..

**చివరి రోజు మహా మృత్యుంజయ పాశుపతం రోజు వేదఘోష గోపూజ.. రుద్రాభిషేకం.. బిల్వర్చన పుష్పార్చన.. కార్తీకదీపం ఆరాధన, మహా మంగళ హారతి మంత్రపుష్పం, ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ..**

**ప్రవచనకర్తగా ఆచార్య గౌరయ్య స్వామి..**

**కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ చత్రపతి శివాజీ కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్..**

**నిర్వాహకులు, ఆహ్వానితులు సింగారం వాణి యాదగిరి నివాస్, సింగారం సరళ శ్రీనివాస్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
భారతీయ సనాతన ధర్మం వలనే హిందూ సంస్కృతి సాంప్రదాయాలు వెల్లి విరుస్తాయని,హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగకు,ప్రతి మాసానికి ఒక ప్రత్యేకమైన విశిష్టత ఉంటుందని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఎన్నో విషయాలు నేర్పించాయని,అదే రీతిలో కార్తీక మాసం శివ కేశవుల మాసమని,ఎంతో పవిత్రత కలిగిన ఈ మాసంలో మన షాద్ నగర్ పట్టణంలో కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమని,కార్తీక మాసంలో దేవాలయాల్లోనైన, దీపోత్సవ కార్యక్రమాల్లోనైనా పాల్గొని ఒక్క దీపం వెలిగించినత మాత్రాన్నే శివకేశవులు సంతృప్తి చెంది ఎన్నో జన్మల పుణ్య ఫలాన్ని అందిస్తారని, సకల పాప విమోచనంతో మానవ జన్మ సార్థకత చెందుతుందని,ఆ ఒక్క దీపమే మనిషిని అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు నడిపిస్తుందని అదే హిందుత్వంలో ఉన్న గొప్పతనం అని కార్తీక దీపోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా హాజిపల్లి రోడ్డులో గల ఆకుల మాణయ్య గ్రౌండ్ లో కార్యక్రమ నిర్వహణ ఆహ్వానితులుగా సింగారం వాణి యాదగిరి నివాస్, సింగారం సరళ శ్రీనివాస్,శ్రీ చత్రపతి శివాజీ కల్చరల్ మరియు సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శివ కేశవుల మాసమైన కార్తీక మాసం లక్ష దీపోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా అత్యద్భుతమైన రీతిలో సాగుతుంది. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో చివరి రోజు శనివారం లక్ష దీపోత్సవ కార్యక్రమం జరిగింది.చివరి రోజు కార్యక్రమం మహా మృత్యుంజయ ఎ ా శ ు ం వ త ం, వే ద ఘ ో ష , గోపూజ,రుద్రాభిషేకం, బిల్వర్చన పుష్పార్చన, కార్తీకదీపం ఆరాధన, మహా మంగళ హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణతో కొనసాగింది. కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరూ కార్తీక దీపోత్సవ లక్ష దీపాలు వెలిగించి కార్యక్రమానికి ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో ఆచార్య గౌరయ్య స్వామి తన అద్భుతమైన వేద అనుగ్రహ ప్రసంగాన్ని, భక్తి మార్గంలోని రహస్యాలను విచ్చేసినటువంటి భక్తులకు సవివరంగా వివరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి ఆయనను సత్కరించారు. అనంతరం శ్రీ వర్ధన్ రెడ్డి పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వేద ఘోష,గోమాత పూజ అనంతరం కాశీ క్షేత్రం నుండి ప్రత్యేకంగా తీసుకువచ్చిన శివలింగానికి అభిషేకము బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వర్ధన్ రెడ్డి చల్లని చలిని సైతం లెక్కచేయకుండా అభిషేక కార్యక్రమం పూర్తయ్యేంతవరకు అక్కడే కూర్చున్నారు. అనంతరం జరిగిన మహా మంగళ హారతి, ఆశీర్వచన మంత్రాలతో వేద పురోహితులు, వేదమంత్రోచ్ఛ రణాలతో నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని ఆశీర్వదించారు. ఇంతటి అత్యద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన సింగారం యాదగిరి నివాస్, శ్రీనివాస్ దంపతులకు, శ్రీ చత్రపతి శివాజీ కల్చరల్ అదేవిధంగా సోషల్ ఆర్గనైజేషన్ ను భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సింగారం వాణి యాదగిరి నివాస్, సింగారం సరళ శ్రీనివాస్,జయ, హిందుత్వమే ప్రాణంగా నిరంతరం హిందుత్వం కోసం పోరాడే భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు,అశేష భక్త జనం,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో రైతుపై పులి దాడి

ఆసి ఫాబాద్ నవంబర్ 30, ప్రజావినికిడి: ఆసి ఫాబాద్ కొమురం భీం జిల్లాలో పులి దాడులు వరుసగా కొనసాగుతున్నాయి. శుక్రవారం లక్ష్మి అనే మహిళా కూ లీపై పులి దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన ఆమెను ఆ సుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది. ఈ ఘటన మరువకముందే శనివారం ఉదయం మరో రై తుపై పులి దాడి చేసింది. సిర్పూర్ టౌన్ దుబ్బగూడ వద్ద పత్తి చేనులో పనిచేస్తున్న రౌతు సురేశ్‌పై పులి వెనుక నుం చి దాడి చేసింది. ఆ సమయంలో సురేశ్ గట్టిగా అరవడం తో పక్కనే పంట పొలాల్లో ఉన్న తోటి రైతులు అక్కడికి కే కలు వేస్తూ పరుగున రావడంతో పులి అక్కడి నుండి అడవిలోకి పారిపోయింది. గాయపడిన రైతును వెంటనే స్థా నిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి మె రుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తీసుకెళ్లారు. వరుసగా పులి ప్రజలు, పశు సంపదపై దాడి చేస్తున్న నేపథ్యం లో అటవీ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.కాగజ్‌నగర్, సిర్పూర్ తిన్మండలంలో ఆంక్షలు వి ధించారు. ఇప్పటికే 15 గ్రామాల్లో 144 సెక్షన్ విధించా రు. పులి కదలికలపై నిఘా పెట్టేందుకు ఎక్కడికక్కడ బో నులు, కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇస్‌గాం, నజ్రుల్‌నగ ర్, సీతానగర్, అన్కోడ, గన్నారం, కడంబ, ఆరెగూడ, బా బునగర్ గ్రామాల పరిసరాలలో పులి సంచరిస్తోందని అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతానికి సమీపంలో



ని వసించే ప్రజలు పొలం పనులకు వెళ్లవద్దని హెచ్చరించా రు. గత నాలుగేళ్లలో ఇక్కడ పులుల సంఖ్య అనూహ్యం గా పెరిగిందని వారు అన్నారు. అందుకే ఆయా ప్రాంతా ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు. నాలుగేళ్లలో నలుగురిపై పులి దాడి చేయడంతో మృతి చెందారని అన్నారు. పంట పొలాలకు వెళ్లాలంటేనే రైతులు భయపడుతున్నారు.

# త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ : రంగనాథ్



**హైదరాబాద్,** నవంబర్ 30, ప్రజావినికిడి: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎవరిని ఉపేక్షించేదని లేదని రంగనాథ్ తేల్చి చెప్పారు. బేగంపేటలోని ఓ హోటల్?లో జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇనీషియేటివ్ ఆధ్వర్యంలో అర్బన్ బయోడైవర్సిటీ అనే అంశంపై శనివరాం నిర్వహించిన జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. చెరువుల పరిరక్షణ, పునరుద్దరణ చర్యలపై ఎక్కువగా దృష్టి పెట్టామన్నారు. లోటస్ పాండ్?లో ఏకంగా ఓ వ్యక్తి ఎకరం స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే హైడ్రా అడ్డుకుందన్నారు. హైడ్రా చర్యలకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందన్నారు.అక్రమ నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టు తీర్పులు కూడా స్పష్టంగా ఉన్నాయని రంగనాథ్ తెలిపారు. త్వరలోనే హైడ్రాకు పోలీస్ స్టేషన్ రాబోతుందని, హైడ్రాకు వచ్చే ఫిర్యాదులను వెనువెంటనే పరిశీలించి చర్యలు తీసుకోనున్నట్లు రంగనాథ్ ఈ సందర్భంగా వెల్లడించారు.

# ప్రాణాంతక వైరస్‌లు స్వైరవిహారం

**హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్ చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్**
**రోజుకు 100పైగా కేసులు నమోదు న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు**



**హైదరాబాద్,** నవంబర్ 30, ప్రజావినికిడి: గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30-40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0-5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా

### సిసిఐ పత్తి గోడౌన్ లో అగ్ని ప్రమాదం

# కోట్ల విలువైన కాటన్ బూడిద



మేడ్చల్ నవంబర్ 30, ప్రజావినికిడి:
మెడ్చల్ లోని సిసిఐ గోడౌన్ లో నేడు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.. పత్తి కావడంతో క్షణాలలో మంటలు గిడ్డంగి అంతా వ్యాపించాయి.. చూస్తుండగానే కోట్ల విలువైన కాటన్ బూడిదైంది. మంటల ధాటికి గోడౌన్ భవనం కుప్పకూలింది. ప్రమాదవార్త తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక . మంటలు చెలరేగిన వెంటనే గమనించిన కార్మికులు వెంటనే బయటకు పరుగులు తీయడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. రూ.కోట్లలో నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనావేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు



**పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే**

**రాయలసీమలోని ప్రాజెక్టులకు**

**రూ.12,500 కోట్లు కేటాయించాం**

**గంజాయి, డ్రగ్స్?పై కఠిన చర్యలు ఉంటాయి**

**ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ అందిస్తాం**

**ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు**

**నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు**

నేమకల్లు,ప్రజావినికిడి: అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారాలన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తియుక్తులు మన పిల్లలకున్నాయని, పిల్లలను చదివించాలి, వారిలో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీకి పిల్లల నియంత్రణ చట్టం తీసేశామని తెలిపారు. చదువుకున్న యువతే మన రాష్ట్రానికి పెద్ద ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మత్తుపదార్థాల నిర్మూలనకు ఈగల్ పేరుతో డేగకన్ను ఉంచామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, గంజాయి మాఫియా లేకుండా చేస్తామని సీఎం అన్నారు. రేషన్ బియ్యం కొని విదేశాలకు అమ్ముతున్నారని అలాంటి అక్రమ వ్యాపారులపై కఠినచర్యలు ఉంటాయని అన్నారు.ప్రతి గ్రామంలో సోలార్ ప్యానళ్లు పెరగాలని ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇస్తామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏ గ్రామం చూసినా పరిశుభ్రంగా కనిపించాలని చెత్తాచెదారంతో కనిపించకూడదని అన్నారు. రాయదుర్గంలో ఇంటింటికీ తాగునీరు అందిస్తామని, కణేకల్, బొమ్మనహాళ్‌లో ఇసుక మేటలు పెరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎక్కువమందికి ఉపాధి ఇచ్చే పరిశ్రమలకు ఎక్కువ రాయితీ ఇస్తామని తెలిపారు. ఐదు నెలల్లోనే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని అవి వస్తే వస్తే 4 లక్షల మందికి ఉపాధి వస్తుందిని సీఎం చంద్రబాబు వివరించారు.ఎక్కడ అవినీతి జరిగినా ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇంటికివచ్చి ఇచ్చారా లంచం అడిగారా అని ప్రజలను అడుగుతామని అన్నారు. అభిప్రాయాలు చెప్పేటప్పుడు ప్రజలు వాస్తవాలే చెప్పాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిత్యం పనిచేస్తామని తెలిపారు. బిందు, తుంపర సేద్యానికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తామని సీఎం తెలిపారు.


# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## తీరాన్ని తాకిన 'ఫెయింజల్' తుపాను.

**దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు**

- **ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు**
- **కాకినాడపై ఫెయింజల్ తుపాన్ ప్రభావం**
- **ఉప్పాడ తీరంపై తీవ్రం ప్రభావం**
- **పలు జిల్లాల్లో భారీ వర్షాలు**
- **కోత బారిన తీరప్రాంత గ్రామాలు**
- **అధికారులు అప్రమత్తంగా**
- **ఉండాలని సీఎం సూచన**
- **అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష**

అమరావతి, నవంబర్ 30, ప్రజావినికిడి:
ఫెంగల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. రాయలసీమ, కోస్తాంధ్రలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా.. నిన్న రాత్రి నుంచి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు పడుతున్నాయి. రోడ్లపై నీరు కూడా నిలుస్తోంది. పెన్నానదిలోకి వర్షపు నీరు పెరుగుతోంది. తిరుమలలో వర్షానికి తోడు ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలి అని టీటీడీ తెలిపింది. ఇక కొన్ని జిల్లాల్లో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం వానకు తడిసిపోయింది. దాంతో వారు ఆవేదన చెందుతున్నారు. సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు. సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు. ఫెయింజల్ తుపాన్ ప్రభావం కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంపై తీవ్రంగా చూపింది. గత రెండు రోజులుగా సముద్రంలోని పెను మార్పులు ఏర్పడి రాకాసి అలలు తీవ్ర ప్రభావం చూపాయి. కెరటాల తాకిడికి తీర ప్రాంత గ్రామాలు కోత బారిన పడ్డాయి. విద్యుత్ స్తంభాలు, గృహాలు, చెట్లు నేలకొరిగి సముద్రంలో కలిసిపోయాయి. బాధితులు నిలవడానికి నీడ లేక రోడ్డున పడ్డారు. ప్రధానంగా ఉప్పాడ, మాయాపట్నం సూరాడపేట, కోనపాపపేట గ్రామాలు కోత బారిన పడ్డాయి. నెల రోజుల వ్యవధిలో రెండు తుపాన్ల ప్రభావం తీర ప్రాంత గ్రామాలపై పడటంతో మత్స్యకార కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాయి. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వద్ద, కారైకాల్-మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నెల్లూరు,



చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలకు అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ప్రకటించింది. కాగా ఫెంగల్? తుపాన్?పై విపత్త నిర్వహణ శాఖ, జిల్లా కలెక్టర్లు, సీఎంఓ, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు రియల్ టైంలో అంచనా వేసి అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. తుపాన్? కారణంగా ఆకస్మిక వరదలు వస్తాయనే సమాచారం నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ టీంను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ముందునుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయాత్తం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాలిచ్చారు. తుపాన్?పై ధాన్యం రైతులు ఆందోళనగా ఉన్నారని, నిర్దిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు చేరవేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# మైనారిటీ సంక్షేమ శాఖ

## జీవో-47 ఉపసంహారణ..!

**-వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.**

**-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్.**



నవంబర్ 30, ప్రజావినికిడి: గత ప్రభుత్వ హయాంలో జారీ కాబడిన మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు జీవో -47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన జీవోను రద్దు చేస్తూ మైనార్టీ సంక్షేమ శాఖ జీవో-75 విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు.21.10.2023 న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వివిధ రకాల న్యాయపరమైన సమస్యల తలెత్తిన కారణంగ వక్ఫ్ బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన, వివాదాస్పదమైన జీవోను రద్దు చేస్తూ నూతనంగా జీవో నెంబర్ 75 ను ప్రభుత్వం శనివారం జారీ చేసిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగానే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# విభజన సమస్యలు..

# ఏపీ, తెలంగాణ అధికారుల భేటీ



**హైదరాబాద్,** నవంబర్ 30, ప్రజావినికిడి:
రాష్ట్ర విభజన సమస్యలు, పరిష్కారంపై సోమవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నీరబ్‌కుమార్ ప్రసాద్, శాంతికుమారి ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది. విజయవాడ వేదికగా జరిగే ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన పెండింగ్, ద్వైపాక్షిక అంశాలపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించనున్నారు.ఇంధన శాఖ, ఆర్థిక శాఖ, కన్స్యూమర్ అఫైర్స్ ఫుడ్ అండ్ సివిల్ స్లపస్, కార్మిక, ఫ్యాక్టరీల శాఖ, రెవెన్యూ, ఎ-క్సై-స్జ్, హోంశాఖ అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు.ఏపీ, తెలంగాణకు చెందిన సుమారు 20 మంది ఐఏఎస్, 4 ఐపీఎస్ అధికారులు, సెక్రటేరియట్ అధికారులు సమావేశంలో పాల్గొననున్నారు.

# నటి జెత్వానీ కేసు: ఐపీఎస్ లకు బెయిల్ ఇవ్వొద్దంటూ సీఐడీ అఫిడవిట్

అమరావతి,నవంబర్ 30, ప్రజావినికిడి:
ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసుకు సంబంధించి నేడు ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దంటూ సీఐడీ అఫిడవిట్ దాఖలు చేసింది. కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలకు బెయిల్ ఇవ్వొద్దని సీఐడీ విజ్ఞప్తి చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ కాంతిరాణా తాతా, విశాల్ గున్నీ, కొందరు పోలీసులు, ఓ న్యాయవాది పిటిషన్లు దాఖలు చేశారు.

ఈ నేపథ్యంలో, సీఐడీ అఫిడవిట్ దాఖలు చేసింది. నటి కాదంబరి జెత్వానీ వ్యవహారంలో... చట్టాన్ని కాపాడాల్సిన వారే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని వివరించింది. జెత్వానీని అక్రమంగా అరెస్ట్ చేశారని అఫిడవిట్ లో ఆరోపించింది. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ఆదేశాలతో ఇదంతా జరిగిందని అఫిడవిట్ లో పేర్కొంది. అప్పటి సీపీ కాంతిరాణా తాతా ముంబయికి విమాన టికెట్లు బుక్ చేశారని తెలిపింది. బెయిల్ ఇస్తే దర్యాప్తు పక్కదారి పట్టే అవకాశముందని సీఐడీ స్పష్టం చేసింది. కాగా, ముందస్తు బెయిల్ పిటిషన్లపై సోమవారం నాడు విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఫుడ్ పాయిజనింగ్ చేశాననడానికి ఆధారాలు ఉంటే కొండా సురేఖ సీబీఐకి ఇవ్వాలి

## : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు భయం పట్టుకుందన్న ఆర్ఎస్పీ**

**మహిళలపై చేసిన వ్యాఖ్యలకు సురేఖపై కేసు పెట్టాలని కోర్టు చెప్పిందని వెల్లడి**

**ఆమెకు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదన్న ఆర్ఎస్పీ**



**హైదరాబాద్,** నవంబర్ 30, ప్రజావినికిడి:
గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనల వెనుక తన హస్తం ఉందంటూ మంత్రి కొండా సురేఖ ఆరోపణలు చేశారని, ఆధారాలు ఉంటే విచారణ కోసం సీబీఐకి ఇవ్వాలని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేటీఆర్ గురుకుల బాట అనే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు.గురుకుల బాట అని తాము కార్యక్రమాన్ని చేపట్టగానే కాంగ్రెస్‌కు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నట్లు కొండా సురేఖ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు కొండా సురేఖను గతంలో తిరస్కరించారని వ్యాఖ్యానించారు. మహిళలపై ఆమె చేసిన వ్యాఖ్యలకు గాను కేసు పెట్టాలని కోర్టు చెప్పిందని గుర్తు చేశారు. ఆమెకు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు.గతంలో తాను ఐపీఎస్ అధికారిగా పని చేశానని.. తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు కూడా ఇచ్చిందన్నారు. తాను ఏడేళ్ల సర్వీస్‌ను వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనపై ఆరోపణలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విచారణకు సిద్ధమని సవాల్ చేశారు.


# పుష్ప టికెట్ రేట్ల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా వస్తున్న పాన్ ఇండియన్ మూవీ 'పుష్ప2: ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుష్ప 2 టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 షోలకు అనుమతినిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే సింగిల్ థియేటర్‌లలో, మల్టీఫ్లెక్స్‌ల్లో ఈ బెనిఫిట్ షోలకు టికెట్ ధరలు రూ.800గా ఖరారు చేసింది. మరోవైపు అర్ధరాత్రి ఒంటి గంట నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌ట్రా షోలకు అనుమతినిచ్చింది.డిసెంబర్ 05 నుంచి 08 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.150, మల్టీఫ్లెక్స్‌లో రూ.200 పెంచింది. అలాగే.. డిసెంబర్ 09 నుంచి 16 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.105, మల్టీఫ్లెక్స్‌లో రూ.150 పెంపునకు అనుమతిని ఇచ్చింది. డిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ థియేటర్‌లలో రూ.20 మల్టీఫ్లెక్స్‌లో రూ.50 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దాదాపు 18 రోజులు ఈ పెంచిన రేట్లు అమలులో ఉండనున్నట్లు వెల్లడించింది. ఇక తెలంగాణ అడ్వాన్స్‌కు బుకింగ్‌కు సంబంధించి నేడు సాయంత్రం 4.56 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది.

# రామ్‌చరణ్ సినిమాలో మీర్జాపూర్ మున్నాభయ్యా

గ్లోబర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో ఓ చిత్రం పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ కలసి ఈ ప్రాజెక్టును నిర్మించనున్నాయి. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా దీన్ని తీర్చిదిద్దనున్నారు మేకర్స్. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం కర్ణాటకలో షూటింగ్ ప్రారంభించింది. అయితే ఈ సినిమాలో మీర్జాపూర్ వెబ్ సిరీస్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు సనా 'ఆర్‌సీ16'లో మున్నా భయ్యా నటించబోతున్నాడు అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో మున్నా భయ్య పాత్రల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దివ్యేందు. దీంతో 'ఆర్‌సీ16' సినిమాకు అతడు ప్లస్ అవుతాడని చిత్రబృందం భావించినట్లు ఉంది. మరోవైపు ఈ సినిమాలో చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించనుండగా.. రెహమాన్ సంగీతం అందించబోతున్నాడు.




# వీరమల్లులో పవన్ బిజీబిజీ



ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు . పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఇప్పటికే విజయవాడలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన చిత్రబృందం పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ మూవీ చివరి షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ జాయిన్ అయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు అంటూ పవన్ నిలుచున్న ఫొటోను పంచుకుంది. ఈ మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఓటీటీలోకి మట్కా

విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.







## వెంకటేష్ 'గోదారి' సాంగ్..
# వింటేజ్ రమణ గోగుల ఈజ్ బ్యాక్!

టాలీవుడ్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'సంక్రాంతి వస్తున్నాం'. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది సంక్రాంతికి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తి కాగా.. త్వరలో మేకర్స్ విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు.అయితే ఇప్పటికే వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన ఎఫ్-2, ఎఫ్-3 సినిమాలు మంచి హిట్ అయ్యాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి వారిద్దరి కాంబినేషన్ లో సంక్రాంతికి వస్తున్నాం మూవీ రూపొందుతుండడంతో అంతా మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఇది కూడా హిట్ అవుద్దని ఆశిస్తున్నారు. ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. పోస్టర్స్ క్రేజీగా ఉండి అందరినీ ఆకట్టుకున్నాయి. అయితే రీసెంట్ గా సాలిడ్ అప్డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంక్రాంతి వస్తున్నాం మూవీ ఫస్ట్ సింగిల్ గా గోదారి గట్టు అనే పాటను రిలీజ్ చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. ఓ పోస్టర్ ద్వారా వెల్లడించగా.. ఆ సాంగ్ ను సీనియర్ సింగర్ రమణ గోగుల పాడడం విశేషం. లాంగ్ గ్యాప్ తర్వాత ఆయన.. వెంకటేష్ మూవీకి సాంగ్ పాడుతున్నారు. ఆయనతోపాటు మధుప్రియ గొంతు కలిపారు. భీమ్స్ సిసిరోలియా మ్యూజిక్ అందిస్తుండగా.. శనివారం సాయంత్రం మేకర్స్ ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. గోదారి గట్టు మీద రామ సిలకవే ఓ గోరింటాకెట్టుకున్న సందమామవే.. మోస్ట్ బెస్ట్ మెలోడీ అంటూ ట్వీట్ చేశారు. అయితే సాంగ్ అదిరిపోయే ర్యాప్ తో స్టార్ట్ అయింది. గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ బ్యూటిఫుల్ లిరిక్స్ తో సాగుతున్న ప్రోమో అదిరిపోయేలా ఉంది. విజువల్స్ నేచురల్ గా ఉంటూనే అద్భుతంగా ఉన్నాయి. వెంకటేష్ తో పాటు హీరోయిన్ మీనాక్షి చౌదరి సాంగ్ లో కనిపించారు. సినిమాలో భార్యాభర్తలుగా నటిస్తున్న వారిద్దరూ క్యూట్ స్టెప్స్ తో అలరించారు. భీమ్స్ సిసరోలియో తన బాణీలతో అదరగొట్టారు. సింగర్ రమణ గోగుల ఎవర్ గ్రీన్ వాయిస్ తో మెప్పించారు. ఓవరాల్ గా లిరికల్ ప్రోమో సూపర్ గా ఉందని నెటిజన్లు చెబుతున్నారు. వెయిటింగ్ ఫర్ సాంగ్ అని అంటున్నారు. డిసెంబర్ 3న ఫుల్ సాంగ్ రిలీజ్ చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

# లైగర్ ఎఫెక్ట్... నాన్న ఇక చాలు నీ సలహాలు

బాలీవుడ్ స్టార్ చుంకీ పాండే వారసురాలు అనన్య పాండే ఇండస్ట్రీలో అడుగు పెట్టి వరుస సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే ఇప్పటి వరకు ఆమెకు కమర్షియల్ బ్రేక్ దక్కలేదు. ముఖ్యంగా అనన్య చాలా ఆశలు పెట్టుకుని నటించిన 'లైగర్' సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణమైన ఫలితాన్ని చవిచూసింది. విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆ సినిమా రూపొందిన విషయం తెల్సిందే. కరణ్ జోహార్ హిందీలో సినిమాను విడుదల చేయడం జరిగింది. అంతే కాకుండా సినిమా నిర్మాణంలో ఆయన భాగస్వామిగానూ వ్యవహరించారు. అయినా లైగర్ ఫలితం ఏంటో తెలిసిందే. అనన్య పాండే లైగర్ సినిమా చేయడం పట్ల చాలా ఫీల్ అవుతున్నట్లుగా తెలుస్తోంది. ఆ సినిమా కథను తన వద్దకు తీసుకు వచ్చిన తండ్రి చుంకీ పాండే పై ఇంకా ఆమెకు కోపంగానే ఉందని తెలుస్తోంది. ఇటీవల తండ్రి చుంకీ పాండేతో కలిసి ఒక టాక్ షోలో అనన్య పాండే పాల్గొంది. ఆ సమయంలో ఆమెకు చుంకీ పాండే కథల ఎంపిక విషయంలో జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు. దానికి వెంటనే అనన్య కలిపించుకుని నా సినిమాల స్క్రిప్ట్ ఎంపిక విషయంలో జోక్యం చేసుకోవద్దు అంటూ గట్టిగానే చెప్పిందట. గతంలోనే నువ్వు నాకు స్క్రిప్ట్ విషయంలో సలహాలు ఇవ్వకూడదు అని చెప్పాను కదా అంది. లైగర్ సినిమా స్క్రిప్ట్ విషయంలో నువ్వు నాకు ఇచ్చిన సలహాలు వర్కౌట్ కాలేదు. అందుకే అప్పుడే నాకు ఎలాంటి సలహాలు ఇవ్వకూడదని చెప్పాను. తండ్రి స్క్రిప్ట్ ఎంపిక విషయంలో ఇచ్చిన సలహా కారణంగానే లైగర్ సినిమాను అనన్య పాండే ఎంపిక చేసుకుందట. పైగా కరణ్ జోహార్ సైతం ఆమెకు ఈ సినిమాను రిఫర్ చేయడం జరిగింది. కెరీర్ ఆరంభంలో సినిమాలు లేకుండా ఉన్న సమయంలో వచ్చిన పెద్ద ఆఫర్ లైగర్. ఆ సినిమా హిట్ అయ్యి ఉంటే పాన్ ఇండియా స్థాయిలో అనన్య పాండే కి మంచి గుర్తింపు దక్కి ఉండేది, తద్వారా వరుసగా సినిమాలు వచ్చేవి. కానీ లైగర్ బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది.అనన్య పాండే లైగర్ సినిమా విషయంలో చాలా బాధ పడుతుందని తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలతో తెలిసిందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక నటుడు లేదా నటి తమ కెరీర్‌లో కొన్ని సినిమాలను ఎందుకు చేశామా అని అనుకుంటారు. అనన్య పాండే కెరీర్‌లో లైగర్ సినిమా ఆమెకు అలాంటి అభిప్రాయంను మిగిల్చింది అనే టాక్ వినిపిస్తుంది. లైగర్ సినిమా ఫ్లాప్‌తో బాలీవుడ్‌లోనూ ఈమెకు రావాల్సిన ఆఫర్లు రాలేదు, సౌత్‌లోనూ సినిమా ఛాన్స్‌లు పెద్దగా కనిపించడం లేదు. దాంతో వచ్చిన చిన్న సినిమా ఆఫర్లను సద్వినియోగం చేసుకుని స్టార్ హీరోయిన్‌గా నిలవాలని ఈ అమ్మడు ప్రయత్నాలు చేస్తోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613